మల్కాజిగిరి:నేరేడ్‌మెట్‌లో అన్నపూర్ణ సహిత శ్రీకాశీ విశ్వనాథ ఆలయంలో పూజలు చేస్తున్న మల్కాజిగిరి జడ్జి అరుణ్ తేజ్ స్వామి

రామంతాపూర్: కోదండ రామాలయంలో ఉమా రామలింగేశ్వర స్వామికి అభిషేకం చేస్తున్న ఆలయ చైర్మన్ కంది ఆగిరెడ్డి

హర..హర.. మహాదేవ

- ఘనంగా మహాశివరాత్రి వేడుకలు
- శైవక్షేత్రాల్లో భక్తుల సందడి
- మారుమోగిన శివనామస్మరణ
- భక్తులతో కీసరగుట్ట కిటకిట
- స్వామిదర్శనం కోసం బారులు
- భక్తులకు అన్నదానం ఏర్పాటు

కీసరగుట్టలో శివలింగానికి అభిషేకం చేస్తున్న భక్తులు

మహాశివరాత్రి వేడుకలు మేడ్చల్, ఉప్పల్, మల్కాజిగిరి నియోజకవర్గాల వ్యాప్తంగా బుధవారం ఘనంగా జరిగాయి. శైవ క్షేత్రాలన్నీ భక్తులతో సందడిగా మారాయి. శివుడికి భక్తులు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. భక్తులు ఉపవాస దీక్షలు పాటించారు. పలు ఆలయాల్లో భక్తులకు అన్నదానం చేశారు.సుప్రసిద్ధ ఆలయమైన కీసరగుట్ట భక్తులతో కిక్కిరిసిపోయింది. స్వామిదర్శనం కోసం భక్తులు బారులు తీరారు.

కీసరగుట్టలో స్వామివారి దర్శనం అనంతరం మాజీ ఎంపీ సంతోష్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని సన్మానిస్తున్న ఆలయ చైర్మన్ ,వేదపండితులు



కీసరగుట్టలో స్వామివారి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

నేరేడ్‌మెట్: మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న కార్పొరేటర్ మేకల సునీతారాముయాదవ్



మేడ్చల్ కలెక్టరేట్: రాంపల్లి శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి కల్యాణం

మల్లాపూర్: మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ కైలాసగిరిలోని శ్రీ మల్లికార్జున స్వామికి అభిషేకం చేస్తున్న కార్పొరేటర్ జె. ప్రభుదాస్

రామంతాపూర్‌లోని శివాలయంలో భక్తులకు దర్శనమిస్తున్న రామలింగేశ్వర స్వామి

ఘట్‌కేసర్‌లోని లింగాలకుంట శివాలయంలో పూజలు చేస్తున్న మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి తదితరులు



మేడ్చల్ పట్టణంలో దైవదర్శనానికి బారులు తీరిన భక్తులు

శామీర్‌పేట: ఆలియాబాద్‌లో మల్లికార్జున స్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

కలప తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

మేడ్చల్, ఫిబ్రవరి 26: కలప తరలిస్తున్న ట్రాక్టర్లను అటవీశాఖ అధికారులు పట్టుకున్నారు. మేడ్చల్-మజీద్‌పూర్ దారిలో అనుమతులు లేకుండా కలపను తరలిస్తున్నట్టు సమాచారం అందుకున్న డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్రీవాణి మంగళవారం రాత్రి పూడూరు చౌరస్తా సమీపంలో పట్టుకొని, కండ్లకోయలో ఉన్న ఆక్సిజన్ పార్కుకు తరలించారు. ఈ విషయమైన డిప్యూటీ రేంజ్ అధికారిని వివరణ కోరగా అనుమతుల్లేకుండా తరలిస్తున్నట్టు భావించి, పట్టుకున్నామని తెలిపారు. అయితే వారిని వద్ద అనుమతులు ఉన్నాయా అని అడుగగా ఉన్నాయని చెప్పారని, అనుమతులు చూపించడంతో వదిలిపెట్టినట్టు ఆమె వివరించారు.

మట్టి తరలింపును అడ్డుకున్న తండావాసులు

మేడ్చల్, ఫిబ్రవరి 26: మండల పరిధిలోని రావల్‌కోల్ పంచాయతీ ఖాసీంభాయి తండా నుంచి అక్రమ మట్టిని తరలిస్తుండగా తండావాసులు అడ్డుకున్నారు. రావలోకోల్ గ్రామానికి చెందిన కొందరు అక్రమార్కులు రాత్రి వేళల్లో గుట్టుచప్పుడు కాకుండా మట్టిని తరలిస్తున్నారు. మంగళవారం రాత్రి టిప్పర్లలో పెద్ద ఎత్తున మట్టిని తరలిస్తుండగా తండావాసులు అడ్డుకున్నారు. ప్రభుత్వ భూమి నుంచి మట్టిని తరలిస్తున్నారని రెవెన్యూ అధికారులు ఫిర్యాదు చేశారు. దీంతో మట్టి తవ్వకాలను నిలిపివేసి, టిప్పర్లను అక్కడి నుంచి తరలించారు.అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని తండావాసులు డిమాండ్ చేశారు.

యువతి అదృశ్యం

మొహంత (ఫైల్)

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 26:యువతి అదృశ్యమైన ఘటన నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. నేరేడ్‌మెట్ పీఎస్ ఎస్సై సైదులు కథనం ప్రకారం వివేకానందపురంలో నివాసం ఉంటున్న జుమ్మి మొహంతా ప్రదీప్ కుమార్ భార్యాభర్తలు వీరికి కూతురు సాగోరిక మొహంత (22)నివాసం ఉంటున్నారు. అయితే ఇంట్లో తల్లిదండ్రులు రోజు గొడవ పడేవారు. దీంతో కూతురు సాగోరిక మొహంత మనస్తాపానికి గురై మంగళవారం ఉదయం 6గంటలకు ఇంటినుంచి వెళ్లిపోయింది. కుటుంబ సభ్యులు అంతటి వెతికినా ఆచూకీ లభించలేదు. కుటుంబ సభ్యులు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారిస్తామని తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా:ఎమ్మెల్యే

కాప్రా, ఫిబ్రవరి 26: ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని అన్ని కాలనీల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం కాప్రా డివిజన్ పరిధి శ్రీ సాయి ఎంక్లేవ్ కాలనీలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న సమస్యలను కాలనీ వాసులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కాలనీలో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తేవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బైరి నవీన్ గౌడ్, ఎంకే బద్రుద్దీన్, మల్లారెడ్డి, గణేశ్, కాషీనాథ్, కాలనీ ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి,ప్రధాన కార్యదర్శి నాగరాజు, కిరణ్, రమేష్, సుధీర్, రవికాంత్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కాప్రా డివిజన్ లక్ష్మీ నగర్ కాలనీలో కొత్తగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి బుధవారం ప్రారంభించారు.

శ్రీ సాయి ఎంక్లేవ్ కాలనీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

నేడు 15 కాలనీలకు విద్యుత్ కోత

బోడుప్పల్: బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలో గురువారం పదిహేను కాలనీల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ వేణుగోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. రాఘవేంద్ర కాలనీ, సాయి మారుతి నగర్, కేశవ్ నగర్ కాలనీ, మెయిన్ రోడ్ సిద్ధార్థ్ స్కూల్ ఏరియా, ఉదయలక్ష్మి నగర్, ఆకృతి టౌన్‌షిప్, ఈస్ట్ బాలాజీ హిల్స్ కాలనీ, బాలాజీ హిల్స్ కాలనీ, పద్మావతి నగర్, స్వరూప్ నగర్ కాలనీ, వెస్ట్ బాలాజీ హిల్స్, రోహిత సాయి డెవలపర్స్ ఏరియా, ఈస్ట్ బృందావన్ నగర్ కాలనీ, వెస్ట్ బృందావన గారు కాలనీ, శ్రీనివాస కాలనీ, సత్తిరెడ్డి కాలనీలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఏఈ వేణుగోపాల్ తెలిపారు.

జవహర్‌నగర్‌లో..

జవహర్‌నగర్: 11కేవీ లక్ష్మీనర్సింహ ఫీడర్ పరిధిలో చెన్నాపురం, బీరప్పగడ్డ, ఆదర్శ్‌నగర్, సింగిల్‌బెడ్‌రూమ్ ఇండ్లు, రేణుకానగర్, వికలాంగులకాలనీ, లక్ష్మీనర్సింహస్వామిగుట్ట, ముత్తుస్వామికాలనీ, సిటిజన్స్‌కాలనీ, సుస్మితానగర్, సాయి బాబా ఆలయం, మూడుగుళ్ళు, చిలుకలబిల్డింగ్, అయ్యప్పస్వామి ఆలయ ప్రాంతాల్లో గురువారం మధ్యాహ్నం 12నుంచి 1గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నమని ఏఈ సాంబశివరావు తెలిపారు.

కీసరగుట్ట పరిసరాల్లో మొక్కను నాటుతున్న మాజీ ఎంపీ సంతోషకుమార్

శివ..శివ..

- కీసరగుట్టలో భారీగా భక్తజనసందోహం
- ఏర్పాట్లపై భక్తుల అసంతృప్తి
- రూ.500 టికెట్ తీసుకున్నా.. గంటల తరబడి సమయం
- సామాన్యుల క్యూలైన్లుగా వీఐపీ లైన్లు
- రోడ్లపై బైఠాయించి భక్తుల నిరసన

కీసరగుట్టలో రూ.500 దర్శనం టికెట్ తీసుకున్నా గంటల తరబడి సమయం పడుతుందని రోడ్డుపై బైఠాయించిన నిరసన తెలుపుతున్న ఓ మహిళ, సముదాయిస్తున్న పోలీసులు

వీఐపీ దర్శనం క్యూలైన్లలో తడకలను విరిచిన భక్తులు

కీసర, ఫిబ్రవరి 26: శివనామస్మరణతో కీసరగుట్ట ఆలయ పరిసరాలు మారుమోగాయి. బుధవారం మహాశివరాత్రి పర్వదినం కావడంతో శివభక్తులు భారీ ఎత్తున కీసరగుట్టకు చేరుకొన్నారు. తెల్లవారుజాము నుంచే భక్తులు స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం,ప్రత్యేక అభిషేకాలను నిర్వహించారు. శివలింగాలకు పంచామృతంతో ప్రత్యేక అభిషేకాలు చేశారు. క్యూలైన్లన్ని భక్తులతో కిక్కిరిసిపోయాయి. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై భక్తుల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఘనంగా స్వామివారి కల్యాణం

కీసరగుట్టలో భవానీ రామలింగేశ్వరస్వామివారి కల్యాణం వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వం తరుపున ఎమ్మెల్సీ, చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ సునీతరెడ్డి స్వామివారికి పట్టు వస్త్రాలను, తలంబ్రాలను తీసుకొచ్చారు. వారి వెంట ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ నారాయణశర్మ, ఈఓ కట్టా సుధాకర్‌రెడ్డి ఉన్నారు.

పేరుకే వీపీఐ క్యూలైన్లు

పేరుకే వీపీఐ క్యూలైన్లు. దాంట్లో కూడా చాలామంది సామాన్య భక్తులే దర్శనమిచ్చారు. రూ.500 టిక్కెట్ తీసుకొని గంటల తరబడి క్యూలైన్లలో నిలబడినా దర్శనం కాక పోవడంతో భక్తులు రోడ్డు బైఠాయించి నిరసనకు దిగారు. దేవస్థానం వారు ఉహించిన దానికంటే భక్తులు ఎక్కువగానే కీసరగుట్టకు చేరుకొన్నారు. ఏర్పాట్లు మాత్రం అంతంత మాత్రంగానే ఉన్నాయి. వీఐపీల కోసం ఏర్పాటు చేసిన క్యూలైన్ కాస్త సామాన్య క్యూలైన్ మాదిరిగా మారిపోయాయి. అధికారుల పని తీరుపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

గుట్ట పైకి భారీగా వాహనాల అనుమతి

కీసరగుట్టపైకి ఎమ్మెల్యే, జడ్జి స్థాయి వారి వాహనాలు తప్పా ఎవరి వాహనాలు అనుమతిచ్చేది లేదని అధికారులు జాతర కో-ఆర్డినేషన్ సమావేశాల్లో నిర్ణయించడం తప్ప వాటిలో ఎలాంటి ఆచరణ లేదు. ఏకంగా పోలీసులు యంత్రాంగం వారివారి బంధువులు, పోలీసుశాఖకు చెందిన వారిని పోలీసు వాహనాల్లో కీసరగుట్ట పైకి వెళ్లారు. ఏకంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డి స్వయంగా పోలీసువారి పనితీరును గమనించి పోలీసు శాఖ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

స్వామి సేవలో మాజీ ఎంపీ సంతోష్, ఎమ్మెల్యే మల్లారెడ్డి

కీసరగుట్ట మహాశివరాత్రి పర్వదినం కావడంతో తెల్లవారుజామునే మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్‌కుమార్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, స్థానిక ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ సీనియర్ నేత డాక్టర్ లక్ష్మణ్, బోడుప్పల్ మాజీ మేయర్ అజయ్‌తో పాటు పలువురు స్వామివారిని దర్శించుకున్నారు. మాజీ ఎంపీ సంతోష్‌కుమార్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి ఆలయ చైర్మన్ శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం మాజీ ఎంపీ సంతోష్‌కుమార్ కీసరగుట్టపై మొక్కలు నాటారు.

నేడు కీసరగుట్టలో..

ఈనెల 27వ తేదీ ఉదయం స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, సామూహిక అభిషేకాలు, అన్నాభిషేకం, రుద్రస్వాహాకారహోమం, ప్రదోషకాల పూజ, హారతి, మంత్రపుష్పం, శ్రీ స్వామివారి విమాన రథోత్సవం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తారు.

జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

ఘట్‌కేసర్‌లోని స్వయంభు నాగలింగేశ్వరాలయ ఆవరణలో చిన్నారుల నృత ప్రదర్శన

శిల్పారామంలో అలరించిన నృత్యప్రదర్శనలు

ఉప్పల్ , ఫిబ్రవరి 26:ఉప్పల్ శిల్పారామంలో శివరాత్రి పండు గ సందర్భంగా పార్కి స్కూల్ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ డాక్టర్ సాయి జీవన బృందం చే కథక్, భరతనాట్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. గణేశ వందన, కాళీ కౌతం, అభినయ్ గీత్, కీర్తనై, తుల సీదాస్ భజన, వర్ణం, సరస్వతి , శివకైలాశోన్కి వాసి మొదలైన అంశాలను కళాకారులు ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో కిషన్, మనస్వి, తేజేశ్వర్, సర్గ, జీవనలు ప్రదర్శించి మెప్పించారు.

జైహింద్ పార్కును ప్రారంభించాలి

బీఆర్ఎస్ హయాంలో పార్కు నిర్మాణ పనులు పూర్తి చేశాం
కాలనీల్లో డ్రైనేజీ సమస్యలను పట్టించుకోరా..?
మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి

హయత్‌నగర్, ఫిబ్రవరి 26 : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హెచ్ఎండీఏ నిధులు దాదాపు రూ.2కోట్లు వెచ్చించి హయత్‌నగర్ డివిజన్ సీటీవో కాలనీలో నాలుగు వేల గజాల విస్తీర్ణంలో నిర్మించిన జైహింద్ పార్కును వెంటనే ప్రారంభించాలని హయత్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం హయత్‌నగర్‌లోని జైహింద్ పార్కు ఎదుట బీఆర్ఎస్ నాయకులు, స్థానిక కాలనీవాసులతో కలిసి మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ఇన్‌చార్జి మంత్రి సమయమివ్వక పోవడం వల్ల జైహింద్ పార్కు ప్రారంభానికి నోచుకోలేదన్నారు. చుట్టుపక్కల ప్రాంతాలైన ఆరు కాలనీల్లో ప్రధానంగా డ్రైనేజీ సమస్య తీవ్రంగా నెలకొందన్నారు. వాటి నిర్మాణానికి కొత్తగా నిధులు కేటాయించడం లేదని, నూతన పనులకు శ్రీకారం చుట్టడం లేదని అసహనం వ్యక్తం చేశారు. 15 నెలలుగా కాలనీల్లో సమస్యలను పట్టించుకున్న నాథుడే కరువయ్యాడని ఆరోపించారు. డ్రైనేజీల్లో పందుల బెడద అధికమై కాలనీల్లో దోమలు విజృంభిస్తున్నాయని మండిపడ్డారు. ప్రజలు ఇంటి పన్నులు, ఇంటి అనుమతులకు లక్షల్లో రూపాయలు చెల్లించి ఇంటి నిర్మాణాలకు అనమతులు తీసుకుంటున్నారని, మున్సిపల్, జీహెచ్ఎంసీ అధికారులు ఆయా కాలనీవాసుల సమస్యలను ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. నిధుల కొరత వల్లే ఆయా కాలనీలకు మౌలిక వసతులు కల్పించలేకపోతున్నామని అధికారులు చెబుతున్నారు. హయత్‌నగర్ డివిజన్ అభివృద్ధికి దూరంలో ఉందన్నారు. జైహింద్ పార్కును ప్రారంభించి చుట్టుపక్కల కాలనీలైన గ్రీన్‌వుడ్‌కాలనీ, వాసవీకాలనీ, బ్లడ్ బ్యాంక్ కాలనీ, సీటీవో కాలనీల్లో డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఆయా కాలనీవాసులకు మద్దతుగా బీఆర్ఎస్ ఉంటుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఆయా సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్ గౌడ్, నాయకులు భాస్కర్‌సాగర్, మల్లేశ్‌ముదిరాజ్, మహిళా నాయకురాలు సింగిరెడ్డి మల్లీశ్వరిరెడ్డి, సీటీవో కాలనీ సింగం వెంకటేశ్వర్లు, బ్లడ్ బ్యాంక్ కాలనీ నరసింహారెడ్డి, వాసవీ కాలనీకి చెందిన రవి పాల్గొన్నారు.

PUBLIC NOTICE

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లైంట్ జే.వి. విక్టెబమ్స్ అసోసియేషన్... తేది. 22-02-2024 తేదీన J.V. BUILDERS AND INFRASTRUCTURE ఫరం నందు దీపాజిట్ చేసి మోసపోయిన బాధితులం మాది VICTIMS, Association Regd No 1244/2024. సంఘం, మేమంతా ఏకస్తులమై పోరాటం చేస్తూ కలెక్టర్ రంగారెడ్డి జిల్లా, రంగారెడ్డి ఉప్పల్ పోలీస్ స్టేషన్, నాగోల్ పోలీస్ స్టేషన్, LB నగర్ పోలీస్ స్టేషన్, వనస్థలిపురం పోలీస్ స్టేషన్ నందు ఎన్నో సార్లు J.V. VICTIMS, Association తరుపున పిర్యాదు చేసియున్నాము. కాని J.V. BUILDERS AND INFRASTRUCTURE ఫరం యాజమాన్యం పై ఎటువంటి చర్యలు ప్రభుత్వం తీసికొన లేదు. 700 మందల కోట్ల రూపాయలు పేద ప్రజల దగ్గర దీపాజిట్లు సేకరించి బోర్డ్ తిప్పేసినన్నారు. ప్రభుత్వం వారు ముందుకు వచ్చి మా డబ్బులు రికవరీ చేసి మా మధ్యతరగతి కుటుంబీకులను ఆదుకోవలసినదిగా పై J.V. VICTIMS, Association Regd. No 1244/2024 సభ్యులు ప్రభుత్వాన్ని కోరుచున్నాము. పైన J.V. BUILDERS AND INFRASTRUCTURE ఫరం యాజమాన్యం నుండి మా పిల్లల, మా మాన ప్రాణాలను ప్రభుత్వం వారు చట్టరీత్యా కాపాడవసినదిగా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. మా J.V. VICTIMS Association సభ్యులకు ప్రభుత్వం వారు మద్దత్తు తెలుపవలసిందిగ కోరి ప్రార్థిస్తున్నాము.

వై. హరిప్రసాద్, B.A, B.L., అడ్వకేట్
GOVT. హైస్కూల్ ప్రక్కన, అమాలపురం, AP-533201
ఫోన్: 9704187474